## చంద్రబాబుతో మాట్లాడి ఆ ఏడు మండలాలను కలపాలి: హరీష్ రావు




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## నాటు సారాయి కేంద్రాలపై దాడులు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 186 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- బుధవారం 03 జూలై 2024


## ప్రయాణికులకు శుభవార్త




**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపో వరంగల్ నుండి హైదరాబాద్ వరకు రాజధాని ఏసీ సర్వీసులు వరంగల్ బస్ స్టేషన్ నుండి నడుపుతున్నట్టు వరంగల్ 1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు ప్రతిరోజు ఉదయం 06.00, 07.00, 08.00 గం.లకు మరియు సాయంత్రం 05.00 గంటలకు వరంగల్ బస్ స్టేషన్ నుండి హైదరాబాద్ కు రాజధాని ఏసీ సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇట్టి సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చుకోవాలని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు కోరారు.


# గత ప్రభుత్వం వల్లే గల్లీ గల్లీలో గంజాయి దొరుకుతుంది: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంజాయి, డ్రగ్స్ వినియోగం పై సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం హైదరాబాద్ లో ఉన్న కమాండ్ కంట్రోల్ ఆఫీస్ లో పోలీసులకు సంబంధించిన కొత్త వాహనాలను సీఎం జెండా ఊపీ ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రస్తుతం రాష్ట్రంలో, నగరంలో భారీ ఎత్తున గంజాయి అందుబాటులో ఉందని.. దానిని అరికట్టడమే లక్ష్యంగా



ప్రతి ఒక్కరం ముందుకు సాగుతున్నామని అన్నారు. అలాగే గత ప్రభుత్వం పనితీరు వలన తెలంగాణ రాష్ట్రంలోని గల్లీ గల్లీలో గంజాయి అందుబాటులో ఉందని, దానిని అరికట్టడం ప్రభుత్వానికి, పోలీస్ యంత్రాంగానికి సవాల్ గా మారిందని చెప్పుకొచ్చారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో గంజాయి స్మగ్లర్లు, అమ్మకం దారులు, వినియోగదారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.


# మళ్లీ అధికారంలోకి వస్తాం.. మరో 15 ఏళ్లు బీఆర్ఎస్‌దే పవర్: కేసీఆర్ కీలక వ్యాఖ్యలు



**ఎర్రవెల్లి,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటుందని పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజలచే ఛీ అనిపించుకునేలా వాళ్లు ప్రవర్తిస్తారని పేర్కొన్నారు. గతంలో ఎన్టీఆర్ పాలన తర్వాత మళ్లీ అలాగే జరిగిందని గుర్తు చేశారు. మంగళవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జడ్పీ చైర్మన్లతో పాటు వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జడ్పీ చైర్మన్లు అందరూ రాష్ట్రం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శు భాకాంక్షలు తెలిపారు.వారితో కలిసి భోజనం చేశారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నీ సవ్యంగా సాగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు, తాగు నీటి ఇబ్బందులతో పాటు శాంతి భద్రతల సమస్య తలెత్తి మతకల్లోలాలు కూడా చెలరేగడం బాధ కలిగిస్తున్నదన్నారు. అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నప్పుడు శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తున్నదో ఆలోచించాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు.పార్టీ నాయకులను వివరాలు 2లో

## ఆదిత్య-ఎల్1 మొదటి హాలో కక్ష్యను పూర్తి

**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదిత్య-ఎల్1 స్పేస్ క్రాఫ్ట్ సూర్యుడు, భూమికి మధ్య ఉన్న లాగ్రాంజ్ పా యింట్ (ఎల్1) చుట్టూ మొదటి హాలో కక్ష్యను పూర్తి చేసిం దని ఇస్రో ప్రకటించింది. 2024, జనవరి 6న దీనిని కక్ష్యలో ప్రవేశ పెట్టగా, పూర్తి చేసేందుకు 178 రోజులు పట్టిందని తెలి పింది. సూర్యునిపై అధ్య యనం చేసేందుకు గాను గత ఏడాది సెప్టెం బర్ 2న ఆదిత్య-ఎల్1ను ప్రయోగించిన సంగతి తెలిసిందే.




## రైతు భరోసాపై డిప్యూటీ సీఎం భట్టి సారథ్యంలో ఉపసంఘం

**హైదరాబాద్,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):**రైతు భరోసా పై నిర్ణయం తీసుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రైతు భరోసా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. గత నెల 22న జరిగిన క్యాబినెట్ సమావేశంలోనే రైతు భరోసా పథకంపై క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. తదనుగుణంగా భట్టి సారథ్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీవో జారీ చేసింది. రైతు భరోసా క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్‌గా మల్లు భట్టి విక్రమార్క, కమిటీలో సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. రైతు భరోసా పథకం అమలు చేయడానికి విధి విధానాలపై చర్చించి రాష్ట్ర మంత్రి మండలికి భట్టి విక్రమార్క సారథ్యంలోని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులు చేస్తుంది.



## రాహుల్ అసలురంగులు మరోసారి ప్రపంచానికి బట్టబయలైంది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారతీయ జనతా పార్టీ పట్ల, ప్రధాని నరేంద్ర మోడీ పట్ల వారికున్న అక్కసును, ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఓడిపోయిన ఉక్రోషంతో రాహుల్ గాంధీ ప్రసంగంలో స్పష్టంగా కనిపించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి .కిషన్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఢిల్లీలో అయన మీడియాతో మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ, వారి మిత్రపక్షాలు హిందుత్వాన్ని అవమానిస్తూ మాట్లాడటం ఇది మొదటిసారేమీ కాదని, సనాతన ధర్మాన్ని వారి మిత్ర పక్షాలు తీవ్రమైన పదజాలంతో విమర్శించిన సందర్భాలు చాలానే ఉన్నాయన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ, పార్లమెంటు వేదికను తన విద్వేష పూరిత ప్రసంగాలని వేదికగా మలచుకోవడం దురదృష్టకరమన్నారు. యావత్ హిందూ సమాజానికి హింసను, విద్వేషాన్ని ఆపాదిస్తూ ఆయన మాట్లాడిన మాటలకు యావద్భారతం సాక్షీభూతంగా నిలిచిందన్నారు. ఇది రాహుల్ గాంధీ అసలురంగులను మరోసారి ప్రపంచానికి బట్టబయలు చేసిందని చెప్పారు. ఎప్పటిలాగే రాహుల్ గాంధీ తన ప్రసంగంలో భాగంగా అబద్ధాలను దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నిజమైన సమస్యల మీద చర్చించవలసిన లోక్ సభను.. బహుశా ఎన్నికల ప్రచారమని భావించి ఇంకా తప్పుడు సమాచారంతో, తప్పుడు వీడియోలతో దుష్ప్రచారం చేసి లబ్ధి పొందాలని రాహుల్ గాంధీ ప్రయత్నం చేస్తున్నట్లున్నరని ఆరోపించారు. లోక్ సభలో రాహుల్ గాంధీ చేసిన విద్వేషపూరిత ప్రసంగానికి యావత్ హిందూ సమాజాన్ని క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.

### మహిళలను లక్షాధికారుల్ని చేస్తాం

స్వయం సహాయక బృందాల మహిళలను లఖ్‌పతి దీదీలుగా మార్చే లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. డీఎంఎఫ్ నిధుల ద్వారా స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించడం, వారి ఉత్పత్తులకు సరైన గుర్తింపును కల్పిస్తామన్నారు. రానున్న రోజుల్లో మహిళా గ్రూపులకు ఆదాయ వనరులను సమకూర్చే లక్ష్యంలో భాగంగా డీఎంఎఫ్ స్టాల్ ప్రారంభించామని తెలిపారు. గనులున్న ప్రాంతాల ప్రజల విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, నైపుణ్యత, స్వయం సహాయక బృందాలకు అవసరమైన శిక్షణ, ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దేశవ్యాప్తంగా డీఎంఎఫ్ ఆధ్వర్యంలో రూ.92 వేల కోట్లకు పైగా నిధులున్నాయని , ఇందులో రూ.50,900 కోట్లను వెచ్చించి 3,29,945 ప్రాజెక్టు లు చేపట్టామని తెలిపారు. ఇందులో 1,88,642 ప్రాజెక్టులు పూర్తయ్యాయని వెల్లడించారు . .ఇప్పటికే ఢిల్లీ హాట్ లో శాశ్వత ప్రాతిపదికన ఓ స్టాల్ ఏర్పాటు చేశామన్నారు. పర్యావరణ పరిరక్షణకు సరైన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం తమ ప్రధాన లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం




**హైదరాబాద్,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం రాత్రి నగరంలోని ఖైరతాబాద్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, అమీర్ పేట, ఎస్ఆర్ నగర్, ఎర్రమంజిల్, లక్డీకపూల్, తార్నాక, దిల్‌సుఖ్ నగర్, ఎల్బీ నగర్, ఉప్పల్, హబ్సిగూడతో పాలు ప్రాంతాల్లో వాన పడుతోంది.భారీ వర్షం కురుస్తోన్న నేపథ్యంలో వాహనదారులు, ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ఏరియాల్లో వర్షపు నీరు రోడ్ల మీదకు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఓ పక్క వర్షం మరోపక్కా ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు నరకం చూస్తున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. నగరంలో వర్షం కురుస్తోన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది అలర్ట్ అయ్యారు. ప్రజలు అత్యవసరమైతేనే ఇండ్ల నుండి బయటకు రావాలని అధికారులు అప్రమత్తం చేశారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు తీపికబురు పంపింది. టిజిఎస్ఆర్టిసిలో ఖాళీగా ఉన్న 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్), డిఎం, ఎటిఎం, మెకానికల్ ఇంజినీర్ 40, అసిస్టెంట్ ఇంజినీర్ సివిల్ విభాగంలో 23, మెడికల్ ఆఫీసర్ 14, సెక్షన్ ఆఫీసర్ సివిల్ విభాగంలో 11, అకౌంట్స్ ఆఫీసర్ 6 ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

## హన్మకొండ బిఆర్ఎస్ కార్యాలయానికి నోటీసులు


GREATER WARANGAL MUNICIPAL CORPORATION
KAZIPET CIRCLE – II

Roc No E-285476/GWMC/ACP-III/W.No 30/2024 Dated: 25-06-2024

NOTICE U/S 254 OF TELANGANA MUNICIPALITIES ACT 2019

Sub: Greater Warangal Municipal Corporation –Town Planning Section – Kazipet Circle – II – Letter received from the RDO, Hanumakonda – Representation of Sri Naini Rajender, Hon'ble MLA, Warangal (West) to the District Collector, Hanumakonda – To submit the building Permission copies and land allotment copies of TRS party office building in Sy No 1066 of Hanumakonda, Balasamudram called for Verification –Notice under section 254 of Telangana Municipalities Act-2019 – Issued – Req – Reg.

Ref: Letter, dt: 21/06/2024 from the Revenue Divisional Officer Hanumakonda.

*****

With reference to the subject cited, Letter received from the RDO, Hanumakonda stating that Sri Naini Rajender, Hon'ble MLA, Warangal (West) has filed a representation to the District Collector, Hanumakonda with a request to cancel the allotment made in Govt land to an extent of Ac1.00 Gts in Sy No.1066 of Hanumakonda Village and Mandal for construction of TRS party Office building and to allot alternate land for TRS Party Office building and to allot alternate land for TRS party office building. In view of the said representations, to submit the building permission copies and land allotment copies for verification.

Therefore, you are hereby directed to submit the building permission copies and land allotment copies of BRS Party Office building which is located in Sy No 1066 of Hanumakonda, Balasamudram for verification u/s 254 of Telangana state Municipalities Act 2019 within ( 3 ) days from date of receipt of this notice,for verification and taking further action, failing which further action will be taken under the provisions of the Telangana Municipalities Act 2019.

Dy. Commissioner
Kazipet Circle II
Greater Warangal Municipal Corporation

To
The President,
BRS party, Hanumakonda District
Sy No 1066, Hanumakonda(V&M)

**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మ కొండ బిఆర్ఎస్ కార్యాలయానికి మున్సిపల్ అధికారులు నోటీ సులు ఇచ్చారు. పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలు అందించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మూడు రోజులలో అనుమతి పత్రాలు అందించకుంటే మున్సిప ల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

## నోకియా మేనేజ్మెంట్ బృందం ముఖ్యమంత్రితో భేటీ...



**హైదారాబాద్, జులై 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారము నోకియా ఎంటర్‌ప్రైజెస్ మేనేజ్‌మెంట్ హెడ్ మార్టీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. సచివాలయంలో జరిగిన ఈ భేటీలో నోకియా గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ వెంకట్ ఎస్ నారాయణయ్య, సేల్స్ గ్లోబల్ హెడ్ మయాంక్ భాటియా, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ ఇండియా సేల్స్ మేనేజర్ రాకేష్, క్యాడ్జెన్ చైర్మన్ సీఎస్ రావు, యూఎస్ఎం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పద్మజ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ మహమ్మద్ యాకుబ్‌కు ఎస్సైగా ప్రమోషన్







**పరకాల, జూలై 2 (పిసీడబ్ల్యూ న్యూస్):**గత కొన్ని ఏళ్లుగా పరకాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏ ఎస్ ఐ మహమ్మద్ యాకుబ్ ను ఎస్సైగా ప్రమోట్ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎస్ఐ నుండి భద్రాది కొత్తగూడెంకు ఎస్సై గా ప్రమోట్ అయి వెళ్తున్న మహమ్మద్ యాకుబ్ ను పరకాల ఏసిపి కిషోర్ కుమార్ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నాటు సారాయి కేంద్రాలపై దాడులు



**పరకాల, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):**శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో నాటు సారాయి తయారు చేస్తున్నారని సమాచారం మేరకు పోలీస్ ఎక్సైజ్ అధికారులు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి కోగిల లత (39) భర్త శంకర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం తాసిల్దార్ శాయంపేట ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో పి. తాతాజీ సిఐ, ఎస్. లక్ష్మణ చారి, హెచ్ సి పి.రవీందర్, కానిస్టేబుల్ ఎ. అఖిలకుమార్, కానిస్టేబుల్ బి. దిలీప్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.




# పొన్నం ప్రభాకర్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, టీజీఎస్ఆర్టీసీతో సమావేశం



**కరీంనగర్ జిల్లా, జులై 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో డిసెంబర్ 3 వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్ 9న ఎన్నికల్లో చెప్పిన విధంగా మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేశాం.బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది 100 శాతం అక్యూపెన్సి దాటింది.కొత్త బస్సుల కొనుగోలు పై ప్రజా ప్రతినిధుల నుండి డిమాండ్స్ పెరుగుతున్న నేపథ్యంలోనిన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆర్టీసి నీ మరింత ప్రజల ముందుకు తీసుకుపోవాలని నిర్ణయం తీసుకున్నారు.ఆర్టీసిలో డ్రైవర్లు, శ్రామిక్,మెకానిక్ ఇలా 3035 ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , మంత్రులందరికి శాఖ పక్షాన ధన్యవాదాలు చెబుతున్న 2014 తరువాత మొదటిసారి ఆర్టీసి లో రిక్రూట్మెంట్ ఇప్పుడే జరుగుతుంది.ఇప్పటికే కారుణ్య నియామకాల కింద ఆర్టీసి లో పనిచేస్తూ మరణించిన వారి పిల్లలకు 1000కి పైగా ఉద్యోగాలు ఇచ్చాం.ఇప్పటికే భారీగా కొత్త బస్సులు కొనుగోలు చేశాం.నూతనంగా మరో 2 వేలకు పైగా బస్సులు కొనుగోలు చేస్తున్నాం.33 జిల్లా కేంద్రాల నుండి రాష్ట్ర రాజధానికి ఏసీ బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నాం..ప్రతి మండల కేంద్రం నుండి కూడా రాజధాని కి బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నాం.అన్ని గ్రామాలకు బస్సుల కనెక్టివిటీ చేయాలని భావిస్తున్నాం..ప్రజల సహకారం వల్లే ఇవన్నీ సాధ్యమవుతాయి.ఉద్యోగుల శ్రమ ప్రభుత్వ సహకారంతో సంస్థ ముందుకు పోతుంది.మహిళల రాయితీ ప్రభుత్వం చెల్లించడం వల్ల ఆర్టీసి నష్టాల నుండి బయట పడుతుంది ఆపరేషన్ లాస్ లేదు.గతంలో తీసుకున్న బకాయిలు , పిఎఫ్, కోఅపరేటివ్ సెస్ ,బ్యాంకు అప్పులు తీర్చడానికి పనిచేస్తున్నాము.2013 లో ఉన్న పెండింగ్ ఏరియంట్స్ 280 కోట్లు పెండింగ్ బకాయిలు పూర్తి చేస్తున్నాం..ఇప్పటికే 80 కోట్లు పూర్తి చేశాం..200 కోట్లు ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆలస్యమైనా ప్రతి కార్మికుడికి చెల్లిస్తాం.21 శాతం పీఆర్సీ అమలు చేశాం.ఆర్టీసి తార్నాక హాస్పిటల్ ను సూపర్ స్పెషాలిటీ గా మరుస్తున్నం గుండె సంబంధిత వ్యాధుల చికిత్స తో పాటు అధునాతన చికిత్స అందిస్తున్నాం.దేశంలోనే ఆర్టీసి అగ్రగామి గా చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాం.చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురైన బస్ స్టాండ్ లను మరమత్తులు చేస్తున్నాం.ఉద్యోగ నియామకాలు కూడా జాబ్ క్యాలెండరు ద్వారా పారదర్శకంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఆర్టీసి 3030 ఉద్యోగాల భర్తీ జరుగుతుంది.ఉద్యోగాల భర్తీ కి తీసుకున్న నిర్ణయానికి ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు చెబుతూ మీడియా సమావేశంలో తెలుపారు.

# సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం

**- రైతులకు 2 లక్షల రుణ మాఫీను రెండు నెలల లోపు అందిస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**డోర్నకల్, జూలై 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారం రాష్ట్ర రెవెన్యు, గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డోర్నకల్ మండలం చాప్లా తండా గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పనులను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు డిజైన్‌నుమ్యాప్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు.ఈ ప్రాజెక్టు సందర్శన లో బాగంగా మీడియా తో ముచ్చటించారు. రాష్ట్ర రెవెన్యు, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూరైతులకు 2 లక్షల రుణ మాఫీ ను రెండు నెలల లోపు అందిస్తాం అన్నారు.ఈ ప్రభుత్వంలో విద్య కు పెద్ద పీట వేస్తున్నాం .పెద్దవాళ్ళకి వైద్యం చేసే కార్యక్రమాన్ని ఆరు గ్యారంటీ లలో బాగంగా పెదోళ్ళకి అండగా ఉంటాం అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోప్రభుత్వం వచ్చి 90 రోజులలో సుమారు 30 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామల మవుతుందన్నారు.సీతారామ ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు.అనంతరం తోడేళ్ళ గూడెం లోని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ పనులను పరిశీలించారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టకపోవడం వలన సాగునీటి సరఫరా జరిగే పరిస్తితి లేదన్నారు.ఆగస్టు వరకు ఖమ్మం జిల్లాలో రెండు మైనర్ ప్రాజెక్టు లకుగోదావరి నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నట్లుగా వివరించారు.ముఖ్యమంత్రి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావడానికి ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాకు నీరు అందించేందుకు ఈనాడు ప్రాజెక్ను పూర్తి చేసే దిశలో కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మొదటి లిఫ్ట్ లో కూడా వెట్ రన్ నాలుగు రోజుల క్రితం ట్రయల్ వేయడం జరిగిందని, పాలేరు దాకా నీళ్ళు రావాలి అంటే మద్యలో కొన్ని ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న టెండర్ల ను యుద్ధప్రాతిపదికన ఫైనల్ చేయాలని అన్నారు.ఆగష్టు 15 లోపునాగార్జున సాగర్ ఆయకట్టులో సూమారు ఒక లక్షా యాబై అయిదు వేల ఎకరాలని, మీడియం ప్రాజెక్ట్ లైన వైరా,లంకా సాగర్ రెండు ప్రాజెక్ట్ పరిదిలో ఉన్న ఆయకట్టుతో పాటు మైనర్ ఇరిగేషన్ లో ఉన్న ఆయకట్టు









చెరువులను కూడా లింక్ కెనాల్ ను అనుసంధానం చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీవో ఎల్.అలివేలు, అదనపు ఎస్పీ తిరుపతి రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొనారు.

## మళ్లీ అధికారంలోకి వస్తాం.. మరో 15 ఏళ్లు బీఆర్ఎస్‌దే పవర్: కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

సృష్టిస్తుంది కానీ నాయకులు పార్టీని సృష్టించరని, మంచి యువ నాయకత్వాన్ని తయారు చేస్తామని పేర్కొన్నారు. అత్యున్నత పదవులు అనుభవించి పార్టీని వీడుతున్న వారిని నాలుగు రోజులు పదవులు లేకపోతే ఉండలేరా..? అని ప్రజలే అసహించు కుంటున్నారన్నారు. రాజకీయాల్లో ఉన్న వాళ్లకు సౌజన్యం, గాంభీర్యం ఉండాలని అలా కాకుండా కొందరు కేసీఆర్ ఆనవాళ్లను చెడిపేస్తామంటున్నారని.. కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు కాబట్టి మరి దాన్నే చెడిపేస్తరా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చినంక గతంలో వైఎస్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ , ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలను పేర్లు మార్చకుండా అమలు చేశామని గుర్తు చేశారు. వ్యవసాయాన్ని స్థిరీకరణ చేయాలని రైతుబంధు పథకాన్ని అద్భుతంగా రైతులందరికీ అందించామన్నారు.ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రకరకాల కారణాలతో ఆ పథకానికే ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కొంచెం సమన్వయంతో ఓపిక పట్టాలని అన్నారు. మరో రెండేళ్లలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య 160 వరకు పెరగొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలకు కూడా ఎక్కువ అవకాశాలు వస్తాయన్నారు. ఈ సారి బీఆర్ఎస్ తరపున ఎవరికి బీ ఫామ్ దక్కితే వాళ్లదే విజయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొంచెం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పార్టీ అన్ని స్థాయిల్లోని కమిటీల ఏర్పాటు ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామన్నారు. సోషల్ మీడియాను కూడా పటిష్టంగా తయారు చేస్తామన్నారు.



## చంద్రబాబుతో మాట్లాడి ఆ ఏడు మండలాలను కలపాలి: హరీష్ రావు

**హైదరాబాద్,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశానికి ఆదర్శంగా తెలంగాణ గ్రామాలను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీర్చిదిద్దారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. తెలంగాణ భవన్ నుంచి హరీష్ రావు మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టే ఆలోచన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని చురకలంటించారు. సర్పంచ్, జిల్లా పరిషత్ సభ్యుల కాలం ముగిసినా కూడా ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. పంచాయతీల్లో 87 ట్రాక్టర్లు ఉంటే ఇప్పుడు 12,769 ట్రాక్టర్లు ఉన్నాయని హరీష్ రావు తెలియజేశారు.కెసిఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి నిధులకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి రూ.20 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు ఏడు పైసలు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంసద్ ఆదర్శ యోజన అవార్డులు తెలంగాణకు వచ్చాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడతో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడి ఏడు మండలాలతో పాటు లోయర్ సీలేరు తెలంగాణ తీసుకవచ్చేలా ప్రయత్నం చేయాలని హరీష్ డిమాండ్ చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం చంద్రబాబుపై ఆధారపడి ఉందని, చంద్రబాబుపై ఒత్తిడి తీసుకొచ్చి ఏడు మండలాలను తెలంగాణలో కలిపాలని రేవంత్ రెడ్డిని కోరారు. రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకున్నారని, వీడియో చూస్తే కన్నీళ్లు ఆగడం లేదని, కాంగ్రెస్సే రైతు ఆత్మహత్యకు కారణమని ఆయన ఆరోపణలు చేశారు.



# టీఎస్ఆర్జెసి, కేజీబీవీ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** వేలేరు మండలంలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, కస్తూరిబా గాంధీ పాఠశాలలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలోని వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిలోని బియ్యం, ఇతర సరుకులను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంబంధిత వర్కర్లకు, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులను వెంటనే ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. పాఠశాల గ్రౌండ్ అంతా చిత్తడిగా పిచ్చిమొక్కలతో నిండి ఉందని, వెంటనే విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు వీలుగా గ్రౌండ్ ను చదును చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో సరిపడా గ్రౌండ్ లేనందున సరిపడా భూమిని సేకరించి కొనుగోలు చేయాలని, అలాగే గ్రౌండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వీటితో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా పాఠశాలలకు త్రాగు నీరు అందించడంతో పాటు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు సరిపడా నీరు అందుబాటులో ఉండే విధంగా అదనపు బోర్ వెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎమ్మార్వో, ఎంపీడీవో, సీఐ లు ప్రతీ వారం పాఠశాలలను తనిఖీ చేయాలనీ, అలాగే పాఠశాల పరిసరాలలో ఆడపిల్లలకు ఇబ్బంది కలిగే విధంగా పోకిరీలు, ఆకతాయిలు అల్లర్లు చేయకుండా, అనైతిక చర్యలకు పాల్పడకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం గస్తీ కాయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో అల్లరిమూకలు తిరిగినట్టు తెలిస్తే ముందుగా పోలీస్ అధికారులపై, పాఠశాల సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు, అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో, ఎంపీడీవో, సీఐ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణపై కనికరమేది..?



రామ రాజేష్ ఖన్నా
NHM రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏళ్లుగా పని చేస్తున్నా రెగ్యులరైజ్ కాని ఉద్యోగుల సర్వీస్ అన్ని కేడర్లకు 510 జీఓను వర్తింపజేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ (ఏఐటియుసి అనుబంధం) కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ వైద్యారోగ్య విభాగం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) సేవలు అందజేస్తున్న ఉద్యోగులు సర్వీస్ చాలా సమస్యలుఎదుర్కొంటున్నారని, ఏళ్లుగా విధులు నిర్వర్తిసున్నా పర్మినెంట్ కావడం లేదని వాపోయారు. నగరంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో వీరు అందించే వైద్య సేవలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, రాత్రింబవళ్లు వీరి సేవలను వినియోగించుకుంటున్న అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రమబద్ధీకరణ చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదన్నారు. ఈ పథకంలో చాలా సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకపోవడంతో కొందరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురు వుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 17514 మంది విధులు నిర్వహిస్తున్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 4000 మందికి అన్యాయం చేసిందని 510 జీవోలో వెంటనే సవరణ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వ అధికారులను, వైద్య ఆరోగ్యశాఖ (ఎండి), కమిషనర్ ఆర్ .వి కర్ణన్, ఎమ్మెల్సీలను , 21 మంది ఎమ్మెల్యేలను , ఇద్దరు ఎంపీలకు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క , వైద్యా ఆరోగ్య శాఖ దామోదర్ రాజనర్సింహ కలిసి ఇప్పటికే వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. కావున ఉద్యోగుల అందరూ త్వరలో సీ.ఎం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలవనున్నారని, కనీసం ముఖ్యమంత్రి స్పందించి జాతీయ ఆరోగ్య మిషన్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేస్తున్నాయి. జాతీయ ఆరోగ్య మిషన్ సేవలు అందిస్తున్నారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరించాలి. 510 జీ.ఓ.లో గత ప్రభుత్వం 8 క్యాడర్స్ వేతనాలు పెంచింది మిగితా 70 క్యాడర్స్ వేతనాలు పెంచలేదు వెంటనే కేడర్స్ కు వేతనం పెంచి వెంటనే పి.ఆర్.సీ వర్తింపజేసి న్యాయం చేయాలని, ఎన్ హెచ్ ఎం పని చేస్తున్న అన్ని కేడర్ల వారి సర్వీస్లు రెగ్యులర్ చేయాలని, నెలనెలా సకాలంలో వేతనాలు చెల్లించాలి. గత బీ.ఆర్.ఎస్. సర్కారు జారీ చేసిన 510 జీఓ ద్వారా కొన్ని కేడర్ల వారికే మేలు జరిగింది. అన్ని కేడర్ల వారికి వర్తించకపోవ డంతో సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మందికి అన్యాయం జరిగింది. ఈ 510 జీఓను అందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలి. సమాన పనికి సమాన వేతనం కింద రెగ్యులర్ ఉద్యోగుల తరహాలో జీతభత్యాలు బేసిక్ అనగా గ్రాస్ = హెచ్ఆర్ ఎండి ఏం పాలసీ త్వరలో అమలు చేస్తారని వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు ఇంకా అమలు అయితలేదని, వెంటనే అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తున్నారు. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనం తో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, కేంద్రం నుంచి 60, రాష్ట్రం నుంచి 40 శాతం నిధులు ప్రతీ నాలుగు నెలలకు మంజూరు కావాల్సి ఉంది. అయితే నిధుల మంజూరు సరిగా లేకపోవడంతో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు జీతభత్యాలు సకాలంలో అందని పరిస్థితి నెలకొంది. గత నెల (జూన్) వేతనం అంద కపోగా 7 నెలల పీ.ఆర్.సీ.ఏరియర్స్ ఇప్పటివరకు చెల్లించలేదు వెంటనే చెల్లించాలి. పక్క రాష్ట్రాలు జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను ఆ రాష్ట్రాలు రెగ్యుల రైజ్ చేశారు రెగ్యులరైజేషన్ చేసిన రాష్ట్రాలలో మణిపూర్ ,హిమాచల్ ప్రదేశ్ మహారాష్ట్ర , పైన తెలిపి న రాష్ట్రాలలో రెగ్యులర్ చేశారు కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి తెలంగాణ రా ష్ట్రంలో పనిచేస్తున్న జాతీ య ఆరోగ్య మిషన్ 17, 514 మందిని అందరని రెగ్యులరైజ్ చేయాలని మనవి తీసుకుంటున్నామని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పేర్కొన్నారు.

# మంత్రిపొన్నం ప్రభాకర్‌కి రామడుగు ఎంపీపీ జవ్వాజి హరీష్ వినతి



**రామడుగు, జులై 2(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని కొత్తపెల్లి కొక్కరకుంట వన్నారం మోతే గోలరామయ్య పల్లె కొరటపల్లి షానగర్ల మీదుగా గతంలో నడిపిన బస్సులను పునరుద్ధరణ చేసి మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి పొన్నం ప్రభాకర్ ను కోరారు గ్రామంలో ఉదయాన మోడల్ స్కూల్ కి వెళ్లే విద్యార్థి విద్యార్థులకు ఇబ్బంది కాకుండా చూడగలరు రవాణా కల్పించగలరని అని కోరారు ఈ కార్యక్రమంలో జవాజి హరీష్ ఎంపీపీ రామడుగు మండలం ఉప్పల్ అంజని ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధిపై కాంగ్రెస్‌కు ఒక విజన్ అంటూ లేదు..!




**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని, అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న వరంగల్ నగర అభివృద్ధిపై ఒక విధానం, విజన్ అంటూ ప్రకటించకపోవడం దురదృష్టకరమని బిఆర్ఎస్ 45వ డివిజన్ అధ్యక్షులు ఇండ్ల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులకు రాజకీయ అవగాహన లేదని, సోమవారం ప్రెస్‌మీట్‌లో ఉన్నవారిలో చాలా మందికి వారికి రాజకీయ జీవితం ఇచ్చింది గులాబీ పార్టీయే అన్న సంగతి మర్చిపోవద్దన్నారు. మా పార్టీ వల్లనే వారికి గుర్తింపు వచ్చిన విషయం మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ఈ 6 నెలల్లో నగరంలో తట్టెడు మట్టిపోయలేదని, వారికి ఓరుగల్లుపై చిత్తశుద్ధి ఉంటే... కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తామంటే ఎందుకు మాట్లాడలేదని, జెండా మార్చంగానే గొంతు మారింది, కళా తోరణంపై పోరాడింది మేము. కాంగ్రెస్ నాయకులు చవటలు, దద్దమ్మలు. ఎందుకంటే నగరానికి వారు తెచ్చిన నిధులు ఎన్నని, ముఖ్యమంత్రి వస్తే నగరానికి వరాలు ఇస్తారు. దాని మీదే మా పార్టీ మాజీ ఎమ్మెల్యేలు నిధుల గురించి ప్రశ్నించారు. దానికే ఉలికిపాటు ఎందుకు అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేవలం ప్రైవేట్ ఆస్పత్రి ఓపెనింగ్ వచ్చారు తప్ప, సమీక్షించేందుకు రాలేదని, కనీసం వరదల మీద చర్చ లేకపోవడం బాధాకరమన్నారు. రివ్యూ మీటింగ్ పెట్టారే కానీ నిధుల విడుదల ఊసే లేదని, కాంగ్రెస్ నాయకులకు దమ్ము ఉంటే నగర అభివృద్ధి కోసం భారీగా నిధులు తేవాలని, మాది పోరాటాల, ఉద్యమం పార్టీ, అబద్ధాల పునాది మీద కాంగ్రెస్ పార్టీ పెరిగింది, అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ నాయకులవి ప్రజల తరపున మాట్లాడే మొఖాలా, వారికి నగరం మీద కనీస అవగాహన ఉందా అని ప్రశ్నించారు. మీరు ముఖ్యమంత్రి ని నిధులు అడిగారా, కాంగ్రెస్ నాయకుల కబ్జాలను బయటకు తీస్తాం, వారి చరిత్రలు అందరికి తెలుసు, నగరం పై మీకున్న విజన్ ఏందీ. మీకు రాజకీయ పరిపక్వత లేదని, మీ పాలన ఏంది, ఎం చేయాలనుకుంటున్నారు... చర్చకు సిద్ధం... మీరు ఎన్ని నిధులు ప్రభుత్వం నుంచి విడదల తెచ్చారో చెప్పండి, మీ స్వంత లబ్ది కోసం మాట్లాడుతున్నారే తప్ప, మరొకటి కాదన్నారు. అదే విధంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు వీరేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్ చూస్తే సిగ్గు అనిపించింది. కేవలం నాయిని రాజేందర్ రెడ్డి కోసం మెప్పు కోసం, నామినేటెడ్ పదవి పదవుల కోసమే ప్రెస్ మీట్ పెట్టారు తప్ప నగర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. ఆ పార్టీలో ఉన్న నాయకులకు గులాబీ కండువా నే పదవులు ఇచ్చింది. వారిలో రాజకీయ విలువలు, చిత్త శుద్ధి లేదు. వారు, వారి పార్టీ 6 నెలల్లో చేసింది ఎం లేదు. గత ప్రభుత్వం, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెచ్చిన నిధులతో కొనసాగుతున్న పనులనే మళ్లీ ప్రారంభించినట్లు చెబుతున్న తీరును చూస్తే మాకు పుట్టిన బిడ్డను వారి బిడ్డ అని చెప్పుకొని తిరుగుతున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న నాయకులు, ఉమ్మడి జిల్లా మంత్రుల ఈ జిల్లాకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి. మాది ప్రజాపాలన అని చెబుతున్న కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తోంది. నిర్భంధాలను విధిస్తోంది. నాడు మాయమాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. మరి ప్రజా పాలన అంటే ప్రజల నుంచి వినతులు తీసుకోవాలి కదా తీసుకున్నారా... కనీసం కలవలేదు. కాంగ్రెస్ నాయకులు అవకాకులు చేవాకులు పేలారు, ఇప్పుడి కైనా బుద్ధి తెచ్చుకొని ప్రజల కోసం మాట్లాడండి, నిధులు తీసుకురండి, కాంగ్రెస్ 6 గ్యారంటీ అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, రంజిత్ రావు, చెన్నం మధు, దివ్యారాణి రాజు నాయక్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ఉడతల సారంగపాణి, ఖుద్దూస్, సంపత్ రెడ్డి, కనకరాజు, పరుశురాములు, బండి రజినీకాంత్ విద్యార్థి నాయకులు సౌరం రఘు, బైరపాక ప్రశాంత్, వీరస్వామి, రంజిత్, మహమూద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రి పై ఉన్న మక్కువ ప్రభుత్వ ఆసుపత్రులపై లేదు..!

**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ ఆసుపత్రి పై ఉన్న మక్కువ, ప్రభుత్వ ఆసుపత్రులపై లేదని, ఇటీవల ప్రత్యేకంగా ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి రావడమే దీనికి నిదర్శనమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ పైన గల బిజెపి జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7నెలలు అవుతుంది ఇంకా హాని మున్ నిద్ర లోనే ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసుడో విఫలం గ్రూప్ 1నుంచి 4వరకు పోస్ట్ లు పెంచుతాం, జీవో 46రద్దు చేస్తామని, మేగా డి ఎస్సీ వేస్తామన్నారు నిలబెట్టుకోవాలి. డి ఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని,నిరుద్యోగ యువత పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు బీ ఆర్ ఎస్ కాంగ్రెస్ రెండు ఒకటే ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టుడు మానుకొని రాష్ట్ర ప్రజలను పట్టించుకోండన్నారు. హామీలు అమలు చేయకుండా కొర్రిలు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని, ఈ నెల 5వ తేదీన కలెక్టరేట్ ఎదుట యువ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉంటుందని అన్నారు. అదేవిధంగా బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ.. ప్రయివేట్ ఆసుపత్రి పై ఉన్న మక్కువ ప్రభుత్వ ఆసుపత్రి లపై కాంగ్రెస్ ప్రభుత్వం కు లేదు.ఎం.జీ.ఎం, మీటర్నిటి ఆసుపత్రిల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి. 100 రోజుల్లో భూ కబ్జాదారుల సంగతి చెప్తామని వారందరినీ వీరి వెంట చేర్చుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ కబ్జాలు చేసి జైలు కు పోయిన వాళ్ళను కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యే ఎందుకు చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజలకు ఏమీ సమాధానం చెబుతారు. ఈ సమావేశంలో సమావేశంలో రాష్ట్ర ఎస్సి మోర్చ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, జిల్లా నాయకులు నార్మెట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కొత్త చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- క్రిమినల్ మేజర్ యాక్ట్స్ పుస్తకాల ఆవిష్కరణ
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా నిన్నటి నుండి అమలవుతున్న నూతన క్రిమినల్ న్యాయ చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ముమ్మర ప్రచారం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నూతన క్రిమినల్ న్యాయ చట్టాలతో రూపోందించిన క్రిమినల్ మేజర్ యాక్ట్స్ పుస్తకాలను పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేసే కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ అధికారులకు ఈ పుస్తకాలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నూతన నేర చట్టాల ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం అందించడం జరగడంతో బాటు, సమయం ఆదా అవుతుందని. ఈ నూతన నేర చట్టాలపై అన్ని వర్గాల అవగాహన కల్పించే విధంగా తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రచారం జరిపించాలని సూచించారు. ఈ కార్యక్రమములో పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్స్‌పల్ రాగ్యానాయక్, ఎసిపిలు జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్‌రావు, సంజీవ్,ఎస్.ఐ రాజ్‌కుమార్ పాల్గోన్నారు.

# కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి సిబ్బంది చేయూత


- సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్., చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఫిక్స్డ్ డిపాసిట్ సంబంధించి పాస్ బుక్ అందజేత



**మహబూబాబాద్, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఇటీవల గూడూరులో లారి ప్రమాదంలో మరణించిన ధనసరి పాపారావు (2018 బ్యాచ్ ) వారి తోటి సహొద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయానికి వచ్చిన పాపారావు బ్యాచ్ కు చెందిన సిబ్బంది అంతా కలిసి రూ. 2.25 లక్షల రూపాయలు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు. వారు సేకరించిన డబ్బుతో పాపారావు పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాసిట్ చేయడం జరిగింది.ఈ పాలసీ కు సంబంధించిన పాస్ బుక్ ను ఈ రోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్., చేతుల విరీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,2018 బ్యాచ్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు టోల్ ఛార్జీల నుండి మినహాయింపు ఇవ్వాలి: ఎంపీ అప్పలనాయుడు

**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ టోల్ ఛార్జీల నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హైవే, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభ్యర్థించారు. మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు టోల్ ఫీజు మినహాయింపు అమలు జరిగితే సమాజ శ్రేయస్సు కోసం మరింత నిబద్ధతతో పనిచేసేందుకు ఇది ఎంతగానో సహాయ పడుతుందన్నారు.



# కరీంనగర్ జెడ్పీ సమావేశంలో కౌశిక్ రెడ్డి కామెంట్స్



**కరీంనగర్ టౌన్, జులై2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారము జెడ్పీ సమావేశం లో హుజురాబాద్ బి.ఆర్. ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కామెంట్స్ చేస్తూ నేటి ప్రభుత్వంకేసీఆర్ కిట్లు ఇవ్వకపోవడం వల్ల డెలివరీ అయినా వాళ్లు ఇబ్బంది పడుతున్నారు కేసీఆర్ కిట్లు పేరు మార్చుకుంటే మార్చుకోండి. కానీ పథకం కొనసాగించాలిలని చెప్పారుహుజురాబాద్ లో రెండు పెద్ద హాస్పిటల్స్ ఉన్నాయి గత ప్రభుత్వం హయం లోనే హుజురాబాద్ ఐ.సీ.యు రెడీ చేసి పెట్టినం .ఓపెన్ చేయాలి జమ్మికుంట హాస్పిటల్లో డాక్టర్ లేకపోవడం డెలివరీ లు తగ్గాయి అని చెప్పారు.

# వృదాగా పారుతున్న మున్సిపాలిటీ నల్ల నీరు



**కరీంనగర్,జులై 2 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోనీ కమాన్ నుంచి తీగల వంతెన వెళ్ళే దారిలో సుమంగళి గార్డెన్ ఎదురుగా త్రాగు నీటి పైపు కలెక్షన్ ఇవ్వకుండా వదిలివేయడం వల్ల త్రాగు నీరు వృథాగా పోతున్నాయి. కొన్ని ఇండ్లలో అయితే రోడ్లు వేసినప్పటి నుంచి నల్ల కలెక్షన్లు ఇవ్వడం లేదని, కొందరికి నల్ల నీరు రావడం లేదని, అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

# అర్హులకు అందని గృహజ్యోతి పథకం




**కరీంనగర్, టౌన్ జూలై 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం అందరికీ అమలు కావడం లేదు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారికి కాంగ్రెస్ ఉచిత విద్యుత్ అందజేస్తుందన్నారు. కానీ రేషన్‌కార్డు లేకపోవడం, సర్వీసు నంబర్ తప్పుగా నమోదు చేయ డం తదితర కారణాలతో జీరో కరెంటు అమలు కావడం లేదని.. ఒక నెల జీరో కరెంటు బిల్లు వస్తే వచ్చే నెల 200 మీటర్ల లోపు కరెంట్ బిల్లు వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. గ్యాస్ సబ్సిడీ 500 కూడా రావడం లేదని అంటున్నారు.

# రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి

**చిట్యాల, జులై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ మండలాల్లో అన్ని స్కూలు బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ చేసుకొని ఉండవలెను. స్కూల్ బస్సు నడిపే డ్రైవర్ కి కచ్చితంగా హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారితోనే బస్సు నడిపించుకోవాలని స్కూల్ పిల్లల్ని పాఠశాల పేరు మీద ఉన్న వ్యాన్ లోనే జిల్లా ఆర్టీవో ఆఫీస్ నుండి పర్మిట్ పొందిన తర్వాతనే పిల్లల్ని తీసుకువెళ్లాలని రోడ్ సేఫ్టీ మీద పిల్లలకి డ్రైవర్లకి అవగాహన కలిగి పిల్లల్ని ఆటోలో గానీ టాటా మ్యాజిక్ లో గాని తరలించ వద్దు ఒకవేళ అలా తీసుకొచ్చినచో చట్టరీత్యా చర్య తీసుకుని అట్టి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ట్రస్మా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# దేవాదాయశాఖ అధికారులతో ఎమ్మెల్యే గండ్ర సమీక్షా సమావేశం



**చిట్యాల, జులై 2 (పీసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎండోమెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావే శంలో దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ రావు, ఏఈ దుర్గాప్రసాద్, భూపాలపల్లి డివిజన్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీక్షా లో అధికారులతో నియోజకవర్గంలోని పలు దేవాలయాలపైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చర్చ జరిపారు.ముఖ్యంగా కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలోని నాపాక ఆలయ అభివృద్ధితో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి సంబంధించి చర్చించా రు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నదని, అందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచించారు.

# చిట్యాల సర్పంచ్ బరిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్ల కొండ కుమార్.?



**చిట్యాల, జులై 2 (పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్ల కొండ కుమార్ ప్రజాసేవ చేయాలనే ఆలోచన ప్రజలకు నిత్యం ప్రజల కష్టసుఖాల్లో ఉంటూ పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షంలో ఉండి చిట్యాల మండల, గ్రామ స్థాయి ప్రజల సమస్యలను పరిష్కరించడం జరిగింది ప్రతిపక్షంలో ఉన్నపటికి ప్రజల సమస్యలను ఎప్పటికీఅప్పుడు తెలుసుకొని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేశాడు. సోషల్ మీడియా ఇంచార్జిగా, గండ్రసత్తన్నా యువసేన ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు వెన్నంటి ఉండి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గ్రామంలో మంచి గుర్తింపు పొందాడు. ఈ సంవత్సరం అక్టోబర్ లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామసర్పంచ్‌గా బరిలో అల్లకొండకుమార్ ఉంటునట్లు గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నటు గెలుపు కాయం అని గ్రామప్రజలు, మిత్రులు తెలుపుతున్నారు.

# జడ్పీ చైర్మన్, జడ్పీటిసి, ఎంపిపిలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం..


**ముఖ్య అతిథిగా హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**






**కరీంనగర్ జిల్లా, జులై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ గణపతి, వైస్ చైర్మన్ పెరాల గోపాల్ రావు , జడ్పీటిసి, ఎంపిపి లను ఘనంగా సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్... కరీంనగర్ జిల్లా పరిషత్ వీడ్కోలు సభకు రావాలని జిల్లా పరిషత్ చైర్మన్ ,సీఈఓ ఆహ్వానించారు..5 సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న జిల్లా పరిషత్ సభ్యులకు ,ఎంపిపి లకు శుభాకాంక్షలు..5 సంవత్సరాల ప్రజా జీవితంలో నిధులున్నా ,లేకున్నా అనేకా కష్టాలు వచ్చినా ప్రజల సమస్యలు ఎదుర్కొనీ మంచి పేరు సంపాదించుకున్నారు.జడ్పీటిసి సభ్యునిగా మీ పదవి ముగిసినప్పటికీ ప్రజా జీవితంలో మీరు మళ్ళీ ఏదో ఒక రూపంలో ఎన్నికై ప్రజలతో ఉండాలనీ కోరుకుంటున్న..నేను గతంలో కొత్తగా సింగిల్ విండో అధ్యక్షుడు అయిన తరువాత పెద్దల ఆశీర్వాదంతో సహకార రంగంలో విజయవంతంగా పని చేశా..కరీంనగర్ జిల్లా పరిషత్ కు మా రాజకీయ గురువు చొక్కారావు గతంలో చైర్మన్‌గా అయ్యారు... తరువాత చాలా మంది ఎన్నికయ్యారు. ప్రజా సమస్యలు పరిష్కరించిన వాటికి సంతృప్తిగా తీపి గుర్తుగా ఉంటాయి.కొన్ని పరిష్కారం కానివి ఉన్న వాటిని మళ్ళీ పరిష్కారం దిశగా పదవుల్లో ఉన్నా లేకున్నా అవి సాధించే దిశగా చర్యలు తీసుకోవాలి..భవిష్యత్ లో స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని మా ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.పదవుల్లో ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా స్నేహపూర్వకంగా ,అరోగ్యకైరమైన వాతావరణంలో పని చేశాం..రాబోయే కాలంలో మీకు మరింత మంచి జరగాలని , భవిష్యత్ లో మరిన్ని పదవులు రావాలని కోరుకుంటున్న..పదవి పూర్తి చేసుకున్న జడ్పీటిసి లకు శుభాకాంక్షలు తెలుపుతున్న..రాజకీయాలకు అతీతంగా సహృద్భావ వాతావరణంలో కలిసి పనిచేస్తు న్నాం.. ఏ సమస్య ఉన్న పార్టీలకు అతీతంగా ఓపెన్‌గా చెప్పుకోవచ్చు..మీరంతా భవిష్యత్ లో మరిన్ని పదవులు సాధించవచ్చు.. ప్రజా జీవితంలో మరింతగా ముందుకు పోతుండాలని కోరుకుంటున్న..

# బయ్యారం మండలన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్





**బయ్యారం, జులై 2(పి సి డబ్ల్యూ న్యూస్ ):**మహబూబాబాద్ అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్ టొప్పో బయ్యారం మండలంలోని బయ్యారం గ్రామపంచాయతీ, సంతులాల్ పొడ్ తండ గ్రామ పంచాయతీనీ సందర్శించి గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు,బయ్యారంలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా వెజిటేబుల్ పాండాస్ ను సందర్శించడం జరిగింది. అనంతరం సంతులాల్ పోడ్ తండ లో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలతో ముఖాముఖిగా సంభాషించారు.హరితహారం లక్ష్యాలను జూలై చివరి కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్,బయ్యారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు, మండల పంచాయతీ అధికారి ఆర్ రఘుపతి రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై ఎమ్మార్వోకి వినతి పత్రం



**గంగాధర, జులై 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గంగాధర యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల ప్రణయ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి హాజరై నీళ్ళు – నిధులు – నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ గారి వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం.బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు.1. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.2. గ్రూప్ – 2, గ్రూప్ – 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.3. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను postpone చేసి నూతన తేదీలను ప్రకటించాలి.4. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి.5. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జి .ఓ . g.o. 46ను వెంటనే రద్దు చేయాలి.6. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పృధ్వి, sc మోర్చా మండల అధ్యక్షులు రాజశేఖర్, యు మచ్చ మండల ప్రధాన కార్యదర్శి, మండల కార్యదర్శిలు చెక్రి రాజేష్ ప్రణయ్ రఘు పాల్గొన్నారు.

# అయ్యగారి పల్లి పంచాయితీలో పడకేసిన పనులు పట్టించుకోని కార్యదర్శి

- అధికారులు స్పందించి గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి
- సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య



**కురవి, జులై 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం అయ్యగారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోజువారి నిర్వర్తించే పనులు పడకేసినా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య ఆరోపించారు. అయ్యగారిపల్లి సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో బుర్ర సమ్మయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీరు అందించ కుండా, సైడ్ కాలువలలో మురుగు తీయించ కుండా, ఇండ్లలో చెత్త పేరుకుపోయిన తీసే నాధుడే లేక, వీధి లైట్లు వెలగకుండా గ్రామం అంధకారంలో ఉన్న గ్రామ కార్యదర్శికి అనేకసార్లు ఫిర్యాదు చేసిన ఏ మాత్రం పట్టించుకోకుండా, నిధులు లేవు కాబట్టి మేము పనులు చేయించలేకుండా పోతున్నామని నిర్లక్ష్య పూరిత జవాబు ఇవ్వడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకుని పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ గ్రామ కార్యదర్శి నర్సింగం గురవయ్య, కందుల యాకయ్య బొల్లు వెంకన్న నల్లు మధుసూదన్ రెడ్డి బుడిగపిచ్చయ్య గజ్జి చంద్రయ్య తాడబోయిన యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలిచ్చింది.. అధికారులు అమలుచేయడం లేదు

- నీళ్లు, కరెంటు లేక ఏడేండ్లుగా కాలనీ వాసుల తీవ్ర ఇబ్బందులు
- ఏడేండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించండి
- జిల్లా మంత్రులు, అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపండి
- విలేకరుల సమావేశంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ




**ఖమ్మం, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్ (ప్రతినిధి) :**ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ వినోబా నవోదయ కాలనీ ప్రజలకు కనీస వసతులు నీళ్లు, కరెంటు కల్పించమని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన అధికారులు పరిష్కరించడం లేదని నూతన ప్రభుత్వంలోని జిల్లా మంత్రులు మా సమస్య లను పరిష్కరించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత ఐదేండ్లుగా ప్రత్యక్ష పోరాటం చేస్తున్న క్రమంలో హైకోర్టు వారి నుండి మంచి నీళ్ళు, కరెంట్ తో పాటు కనీస వసతులు కల్పించమని ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు అమలుచేయడంలేదన్నారు. ఆ సమస్యల పరిష్కారం కొరకు స్థానిక కలెక్టర్ వారి కార్యాలయంకు కాలనీ ప్రజలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసేందుకు పోలీస్ వారు అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ కు హైకోర్టు ఉత్తర్వులతో పాటు మా సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని, లేదా స్వయంగా కలెక్టర్ కాలనీని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు. గత ఏడేండ్లుగా పోరాడి ఇండ్ల స్థలాలు సాదించుకొని జీవనం కొనసాగిస్తున్నామని, కరెంట్, నీళ్ల కనీస వసతులు లేక పిల్లలతో కరిక చీకటిలో దుర్భర జీవితం గడుపుతున్నామని జిల్లా మంత్రులు, నూతన జిల్లా అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కమిటీ సభ్యులు కొప్పెర వెంకన్న, గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంకిడి లింగరాజు, షేక్ అక్తర్ ఉన్నిషా బేగం, దంతోజు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో నీరుపేద విద్యార్థులకు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆర్థిక సాయం



**వీణవంక, జులై2(పిసిడబ్ల్యూ న్యూస్):** చదువు ద్వారానే సమాజంలో మంచి పేద విద్యార్థులకు పాడి జీ వి ఉదయ్ నందన్ రెడ్డి మార్పు వస్తుందని, వీణవంక గ్రామంలో 220 అనాథ మరియు నిరుపేద విద్యార్థులకు పాడి జీవి ఉదయ్ నందన్ రెడ్డి(ఫౌండర్, సిఇఓ- యుప్ప్ టివి టురిటో) నెలకి వెయ్యి చొప్పున ఆర్థిక సాయం అందించే దానిలో భాగంగా రెండు నెలల స్కాలర్షిప్లను తన సిబ్బంది ద్వారా మొత్తం 2000ఐ220= 4,40,000/- రూపాయల స్కాలర్షిప్ లను విద్యార్థులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ఉన్నత భవిష్యత్తు కోసం మంచి నాణ్యమైన విద్యను వీణవంక గ్రామంలోని విద్యార్థులకి అందించాలని గొప్ప లక్ష్యంతో ప్రతినెల విద్యార్థులకు స్కాలర్షిప్లు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్కాలర్షిప్స్ విభాగం వీణవంక మండల్ బ్రైట్ లైఫ్ కో-ఆర్డినేటర్ తాళ్లపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

# ఉపేందర్ టింబర్ ట్రేడర్స్‌ను ప్రారంభించిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు



**ఖమ్మం, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం పట్టణంలో పటేల్ టింబర్ రోడ్డు మిర్చి మార్కెట్ రోడ్డుయందు నూతన ఉపేందర్ టింబర్ ట్రేడర్స్ ను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణరావు ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ వచ్చిన కస్టమర్ శ్రేయోభిలాషులకు నాణ్యమైనవి అందించి వారి మనలను పొంది దినం దినం అభివృద్ధి చెందుతూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు . సందర్భంగా టింబర్ ప్రొప్రైటర్ పల్లి ఉపేంద్ర కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండల్ రఘు , ఎస్సీ సెల్ ఖమ్మం పట్టణ అధ్యక్షులు తొంగర భాస్కర్ , కుమ్మరి వెంకటేష్ఫ్వర్లు , నడ్గం బ్రమ్మం , తెల్దార్ పల్లి శ్రీనివాస్ , వెంకట చారి , యర్ర నర్సింహారావు , కాలింగి దేవదానం , కుమ్రరి గోపి , ఆకుల నర్సింహారావు , సుధాకర్ రెడ్డి , అగ్రహారం రాము , కార్పెంటర్ సీతరాములు , ఎస్సీ అంబేద్కర్ సంఘం నాయకులు జాకోబు , చిరంజీవి , వడ్లీ వెంకట్ నారాయణ , రాము , మస్తాన్ , పారుపూర్ణచారీ , ఎమ్మెల్యే పార్టీ కోయిల శీను , మహబూబాద్ కాంగ్రెస్ లీడర్ సూర్యనారాయణ , అశోక్ , కోటి , సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్- X పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**● బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి ● బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహారించాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ పదవ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఈ రోజు ఆపరేషన్ ముస్కాన్-x అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు.పోలీసులు శాఖతో పాటు ఇతర శాఖలా అధికారుల తో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-xలో భాగంగా బాల కార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు.ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-x నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-x బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఐ ఎం ఎ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు. గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు. బడికి వెళ్ల కుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపులలో,మెకానిక్ షాపులలో,హెూటళ్లలో,ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలి వేయబడిన పిల్లలు బాల కార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,విద్యాశాఖ అధికారి అన్నామని, లేబర్ డిపార్ట్మెంట్ నుండి షర్ఫుద్దీన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సుమిత్రాదేవి,సాధిక్ పాషా ఐసిడిఎస్ అధికారిని శివకుమారి,చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్, ఎస్సైలు రమాదేవి, విజయ లక్ష్మి,రవి, తిరుపతి, సోమేశ్వర్,ఏసోబు,శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.




# పీపుల్స్ మార్చ్‌కు నేటితో ఏడాది పూర్తి

**● కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**




**ఖమ్మం, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి. ):** నా కోలజన తెలంగాణ,సబ్బండ వర్గాల తెలంగాణ,సకల జనహితం కోసం సామాజిక తెలంగాణ కోసంమల్లు భట్టి విక్రమార్క మొదలు పెట్టి విజయవంతగా పూర్తి చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కు నేటితో ఏడాది ముగిసింది. అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీ పి సి సి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ అడవుల నుంచి.. కొండలు, కోనలు దాటుతూ ఆదివాసీ, గిరిజన తండా వాసులను పలకరిస్తూ, నిరుపేదలను, ఆర్తులను, అన్నార్తులకు ఇందిరమ్మ రాజ్య భరోసా కల్పిస్తూ సాగిన భట్టి విక్రమార్క పాదయాత్ర నేటితో ఏడాది ముగిసిందని గుర్తు చేశారు.చేయిచేయి కలుపుతూ.. మదిమదిని తాకుతూ.. ప్రజాస్వామిక తెలంగాణలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సరికొత్త చరిత్రను లిఖించిందని అన్నారు. 1360 కిలోమీటర్లు సాగిన పాదయాత్రలో... మొత్తం 36 శాసన సభ నియోజకవర్గాల్లో 26 స్థానాలు, 7 లోక్ సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసిందని తెలిపారు.కాంగ్రెస్ భావజాలం.. సిద్ధాంతాల కోసం పని చేసే భట్టి విక్రమార్క సృష్టించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రభంజన జయకేతనమే నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా సేవాదళ్ ,మైనారిటీ, ఎస్ సి సెల్ అద్యక్షులు సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన చంద్రం,నగర ఓ బి సీ,మైనారిటీ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, జిల్లా ఐ ఎన్ టి యు సి నాయకులు ఎం డి పాషా,నగర ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు ఫజల్, సంపటం నరసింహారావు, బిక్షపతి రాథోడ్,మహమూద్, ముజాహిదీన్, నూకారపు వేంకటేశ్వర్లు, గడ్డం వెంకటయ్య, రజిభాయ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జెర్రిపోతుల అంజని కుమార్,బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్, మందపల్లి నాగమణి, ప్రతిభారెడ్డి, పుష్ప, బండి నాగేశ్వరరావు, బచ్చలకూర నాగరాజు, యడవల్లి నాగరాజు,జిలాని, జయప్రకాష్,నీలవేణి , భద్రకాళి, సుజాత, జ్యోతి, చింతల ఉపేందర్‌లు పాల్గొన్నారు.

# ఆశల ఆధ్వర్యంలో బయ్యారంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు

**● ఆరోగ్య వారధులు..ఆశ కార్యకర్తలు**



**బయ్యారం,జులై2(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో గంగ బజార్, కాకతీయ నగర్ ఏరియాలలో ఆశల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చెసి దోమ, అపరిశుభ్ర నీరు త్రాగటం వల్ల వచ్చే జ్వరాలతో ఇబ్బంది పడుతున్న పెషేంట్లకు రక్త పరీక్షలు,మూత్ర పరీక్షలు చెసి తగు జాగ్రత్తలు,సూచనలు చెప్పి సీజనల్ వ్యాధులపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు,ఇంటింటికి తిరిగి రోగులకు మందులు పంపిన చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకొని,ఎప్పటి కప్పుడు ప్రభుత్వానికి సమాచార మందించే ఆరోగ్య వారధులుగా ఆశ కార్యకర్తల సేవలు అమోఘమని ప్రజలు కొనియాడారు.గర్భిణులకు మందులు అందించడం, ప్రభుత్వ వైద్యశాలల్లో డెలివరీలు అయ్యేలా చూడడం,పిల్లలకు టీకాలు వేయించడం తద్వారా మాతా, శిశు మరణాలు తగ్గించడం వీరి ప్రధాన విధులు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాంతక వ్యాధుల గుర్తింపులో వీరు అందించిన సేవలు అమోఘం.సాధారణ ప్రసవాల్లో కీలక పాత్ర గ్రామీణ ప్రాంతాల్లో చురుగ్గా సేవలు గర్భిణులు, బాలింతలకు అవగాహన,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకొని, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచార మందించే ఆరోగ్య వారధులు ఆశ కార్యకర్తలు ఉన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ దగ్గు,జ్వరం, జలుబు తదితర చిన్నపాటి వ్యాధులకు మందులు అందజేస్తున్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ రోగాల కట్టడికి చర్యలు చేపడుతున్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి డెలివరీ వరకు ప్రతినెలా వారికి సూచనలు చేస్తూ సాధారణ ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పిస్తున్నారు.దీంతో సర్కారు వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్య రెండింతలు పెరిగాయని చెప్పవచ్చు.పల్లెలు,తండాల్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆశవర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. క్యాంపులోఏఎన్ఎమ్‌లు, బి.బూలి, జె.అచ్చమ్మ,ఆశ వర్కర్స్ కళావతి,మాధవిలత, ఉమారాణి ఉన్నారు.

# భూ సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలి

**● అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**పెద్దపల్లి జిల్లా,జూలై 02:(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం, వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ సంబంధించిన భూ సర్వే ప్రక్రియ వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు.మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో భూ సర్వేపై మండల సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారం కోసం సరిహద్దు సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్టిపిసి భూ సేకరణ నిమిత్తం సదరు భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియజేస్తూ ఎంజాయ్మెంట్ సర్వే రైతుల వారీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో భూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సర్వ సభ్య సమావేశం



**రామడుగు, జులై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ప్రతేక సర్వ సభ్య సమావేశం సంఘఅధ్యక్షులు వీర్ల వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించి ఇట్టి సర్వ సభ్య సమావేశం లో ప్రస్తుత అమలులో ఉన్న రైతు బంధు పథకం లో మార్పులు,చేర్పులకు సహకార సంఘ సభ్య రైతుల అభిప్రాయలు స్వీకరించి అట్టి అభిప్రాయముల తీర్మానాలు నఖలు జిల్లా సహకార అధికారి పంపనైనదిఈకార్యక్రమములో పాక్స్ సంఘ అధ్యక్షులు వీర్లవెంకటేశ్వర్రావు ,ఉపాధ్యక్షులు గంట్ల రవీందర్ రెడ్డి, యం.డి జలలోద్దిన్ అక్బర్ సీనియర్ ఇన్స్పెక్టర్ సహకార శాఖ ,మండల వ్యవసాయ అధికారి యస్మిన్ ,సంఘడైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, రైతులు , సభ్యులు ,సంఘ కార్యదర్శి మల్లేశం,సంఘ పంజాల శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**● ఆలస్యంగా వెలుగులోకి...! ● కేసు నమోదు..**

**హత్య?? ఆత్మహత్య?? తెలియాల్సి ఉంది**





**బయ్యారం, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ పరిధిలో లక్ష్మీ నరసింహ పురం గ్రామ సమీపంలో ఎస్సీ కాలనీ సమీపంలో వంగూరి మురళి(27) అనుమానాద స్పస్థితిలో ఉరి వేసుకొని మృతి చెందాడు.మృతుడు గత నాలుగైదు రోజుల క్రితం మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం ముత్యాలమ్మ గూడెం లోని ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహించే వాడని తెలిపారు. గత 5 రోజులుగా మృతుడు ఇంటికి రాకుండా కనిపించక పోవడంతో మంగళవారం చుట్టుపక్కల వెతకడంతో ఓ చెట్టుకు ఉరివేసుకొని దుర్వాసనతో మృతుడు గుర్తుపట్టలేనంత స్థితిలో ఉన్నాడు.స్థానికులు ఎవరు కూడా మృతుడి వద్దకు వెళ్లేందుకు సహాసం చేయలేదు మృతుడి తల్లి ఎల్లమ్మ మరణించిన వ్యక్తి తమ కుమారుడిగా నిర్ధారణ చేశారు. తమ కుమారుడు ఆత్మ హత్య చేసుకొనే పిరికి వాడు కాదని, ఎవరో కావాలని చంపి, ఆత్మహత్యగా చిత్రీకరించారని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారి ఫిర్యాదు మేరకు సిఐ రవి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్థున్నట్లు తెలిపారు.

# పేద విద్యార్థి విద్య కోసం ఆర్థిక సాయం చేసిన ఏసిపి కిషోర్ కుమార్

**● రూ. 15,000 చెక్ అందజేసిన ఏసిపి కిషోర్ కుమార్ ● మానవత్వం చాటుకున్న ఏసిపి**

**పరకాల, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమ్మ నాన్న ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్, ఏసీపీ కిషోర్ కుమార్ ఓ పేద విద్యార్థి చదువు కోసం ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం అమ్మ నాన్న ట్రస్ట్ కార్యదర్శి చాతల వేణుగోపాల్ ఓ పేద విద్యార్థి కి ఆర్థిక సహాయం అందించాలని ఏసిపి కిషోర్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాగా, వెంటనే స్పందించి రూ. 15000 చెక్కును అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. ఇప్పటికే అమ్మ నాన్న ట్రస్టు ద్వారా ఎంతోమంది చదువుకు దూరమైన అభాగ్యులకు ఏసిపి కిషోర్ కుమార్ సహాయం అందించారని వేణుగోపాల్ అన్నారు. అదేవిధంగా విద్యార్థి తల్లి భవాని మాట్లాడుతూ.. నా కొడుకు చదువు కోసం వెంటనే స్పందించి సహాయం చేసిన ఏసిపి కిషోర్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు




**చిట్యాల, జులై 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించి రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను ఎత్తుకొని వీణ వాయిద్యాలతో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి ఊరేగింపుగా వెళ్లారు.శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి కంఠమహేశ్వరునికి ఇష్టమైన నైవేద్యాలను, యాటపోతులను సమర్పించారు. అనంతరం పాలకాయను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ. రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో కలకాలం సుఖంగా జీవించాలని తల్లిని మొక్కుకున్నట్లు గౌడ సంఘం నాయకులు. తెలిపారు.

## కుప్పకూలిన మానేరు వాగు వంతెన

**మంథని, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి ముత్తారం మండలం ఓడేడు గ్రామ సమీపంలో మానేరు వాగుపై నిర్మిస్తున్న వంతెన ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ వంతెనకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో రూ. 49 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసింది. మంగళవరం రాత్రి ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు బయందోళనకు గురయ్యారు.

# నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి

- సంగెం మండల బీజేవైఎం అధ్యక్షులు అవనగంటి సతీష్







**సంగెం, జూలై 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ సంగెం మండల బీజేవైఎం అధ్యక్షులు అవనిగంటి సతీష్ మంగళవారం మండలంలోని తాహశిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో రవికి బీజేవైఎం యువ నాయకులతో కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సతీష్ మాట్లాడుతూ... నీళ్లు నిధులు నియమాకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విదంగా నడుస్తుందని ఆయన అన్నారు.బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు 1. గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో 1-100 ప్రకారం క్వాలిఫై చేయాలి.2.గ్రూప్ -2గ్రూప్ 3. నోటిఫికేషన్లు అదనంగా పోస్టులు పెంచాలి4. జాబ్ క్యాలెండర్లను వెంటనే విడుదల చేయాలి 5. 25 వేల టీచర్ డీఎస్సీ పోస్టులను నిర్వహించాలని తెలంగాణ గవర్నమెంట్ కు బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి కుమారస్వామి బన్నీ,కిరణ్, అనిల్, సందీప్, రాహుల్,వెంకట్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితి సిబ్బంది సౌందర్య కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



**మహబూబాబాద్ జిల్లా, జూలై2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న కేసముద్రం మండలం కేసముద్రం స్టేషన్ కిష్టాపురానికి చెందిన కొంగర సునీల్ కుటుంబ సభ్యులను చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న సునీల్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. కాగా సునీల్ కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం అందజేశారు.సునీల్ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీలో సిబ్బంది గా పనిచేస్తున్న సునీల్ తల్లి సౌందర్య, భార్య మమత రాణి, సోదరులు నవీన్,అనిల్ లను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నర్సయ్య,గండి వీరేందర్ గౌడ్,అరుణ, సుభద్ర, అనిత, ఉమ, కవిత, కొండేటి కళాధర్,జమున, సుజాత, విజయ, కవిత యాకయ్య, అర్జున్, రమేష్, రామచంద్రు, శ్రీనివాస్, శ్రీను, శ్రీనివాసు, జెల్లంపల్లి సుధాకర్, నరేష్, మనోజ్, యాకన్న, శ్రీకాంత్, అమ్ములు, చందు, అనిల్, అభి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ రవీందర్‌ను కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు



**ములుగు జిల్లా, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలో గల పస్రా పోలీస్ స్టేషన్ యందు సీఐగా రవీందర్ నూతనంగా పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా వారిని గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ పోలీస్ అంటేనే మనల్ని మరియు శాంతి భద్రతలను కాపాడుతూ మనందరికీ రక్షణగా ఉండే రక్షణ కవచం లాంటి వారని రక్షకభటులు అని ప్రజలను నిత్యం కాపలా కాస్తూ సమాజంలోని అవినీతిని తొలగించే గొప్ప ఉద్యోగ బాధ్యత పోలీసులది అని అన్నారు మనకోసం ఇరవై నాలుగు గంటలు పని చేస్తున్న పోలీసన్నకు సలాం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య కణతల నాగేందర్ రావు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్ చొప్పదండి వసంత చిక్కుల్ల వెంకటేష్ తుమ్మల శివ నిమ్మగడ్డ రాము తదితర నాయకులు పాల్గొన్నారు

## నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తోరూర్ తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించిన నిరుద్యోగులు



**తొర్రూర్ ప్రతినిధి, జులై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో నిరుద్యోగ సమస్య జటిలమవుతుందని బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్లు తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు కాశం నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు కూడా నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని ఇది జగమెరిగిన సత్యం అని అన్నారు గత ప్రభుత్వం బిఆర్ఎస్ నిరుద్యోగులకు మొండి చేయి చూయించిందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నదని ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున నిరుద్యోగుల తరఫున బీజేవైఎం కొన్ని సంవత్స రాలుగా పోరాటాలు చేస్తూనే ఉన్నదని గుర్తు చేశారు. ప్రధాన డిమాండ్లలో 25 వేల టీచర్ పోస్టులతో మెగా డిఎస్సిని నిర్వహించాలి. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలి. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 46 వెంటనే రద్దు చేయాలి. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి పైన తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి నెరవేర్చాలని లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పి. రాజేష్ తొర్రూర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం....



**ఎలిగేడు,జులై 02(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల ఎంపీపీ స్రవంతి మోహన్ రావు పదవీకాలం ముగిసిన సందర్భంగా ఎలిగేడు మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు, నల్ల మనోహర్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మోహన్ రావు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల్లో చేదోడు వాదోడుగా నిలిచి,ప్రజా పాలనలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావులు మాట్లాడుతూ పదవి కాలం ముగిసినంత మాత్రాన ప్రజా సేవకు దూరంగా ఉండరాదని అనునిత్యం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడితే ప్రజలే మళ్లీ పట్టం కట్టి అధికారాన్ని అప్పగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ఎమ్మార్వో, ఎంపీ ఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## పిసిడబ్ల్యూ న్యూస్ కథనానికి స్పందన

- తండ్రి పై ప్రేమతో తరలివచ్చిన తనయులు
- అనాధనుకాను అందరూ ఉన్నారు అంటున్న తండ్రి







**తొర్రూర్ ప్రతినిధి. జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామంలో 93 సంవత్సరాల వృద్ధుడు అందరూ ఉన్న అనాధనే అనే కథనానికి స్పందన లభించింది. గుర్థూర్ గ్రామం గ్రామపంచాయతీ దగ్గరలో రజక వీధిలో నివాసముంటున్న మునికుంట్ల సాయిలు అనే వృద్ధుడు 93 సంవత్సరాలు అతనే స్వయంగా వంట చేసుకుని తన పనులను తానే చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ముగ్గురు తనయులు ఉన్న గతంలో పట్టించుకునే వారు కాదని చుట్టుపక్కల గృహాలు వారు గ్రామస్తులు కూడా ఈ విషయాన్ని పి సి డబ్ల్యూ న్యూస్ మనోహర స్వామికి విన్నవించారు. పి సి డబ్ల్యూ లో వచ్చిన కథనానికి స్పందించి ముగ్గురు తన ఇల్లు ఇద్దరు హైదరాబాదులో ఉండగా ఒకరు హనుమకొండ లో వృత్తి రీత్యా అక్కడ నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న ముగ్గురు తన ఇల్లు సొంత గ్రామానికి చేరుకొని నెలకు ఒకరు చొప్పున తండ్రి బాగోగులు చూసుకుంటామని చుట్టుపక్కల వారికి తెలియపరచగా ఆ ప్రాంత వాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇకనుండి తండ్రికి ఎలాంటి ఆపద కలిగిన తామే స్వయంగా వచ్చి వైద్య సేవలు చేయించి కావలసిన పరికరాలను అందించి వెళ్తామని అన్నారు. పరిసరాల గృహాల వారికి తండ్రి బాగోగులపై ఎప్పటికప్పుడు సమాచారం అందించే విధంగా చూడాలని వేడుకున్నారు.

### పంజాల అశోకు గౌడ్

వృద్ధాప్యంలో అనేక అవస్థలు పడుతున్న మునుకుంట్ల సాయిలు వృద్ధుడు పడుతున్న అవస్థలను చూసిన పీసి డబ్ల్యూ న్యూస్ లో ప్రచురితమ్ చేసిన జర్నలిస్టు మనోహర్ స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం. వృద్ధాప్యంలో ఉండి తనయులకు దూరం కావడం అంటే ఎవరికైనా బాధాకరమే. తండ్రి కొడుకులను కలిపి నందుకు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### శెట్టబోయిన రామచంద్రు

గ్రామంలో అనేక మంచి విషయాలను వెలుగులోకి తీసుకువస్తూ అందరిలో మమేకమై అనేక విషయాలను వెలుగులోకి తేస్తున్న పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామిని అందరూ అభినందిస్తున్నారు. గ్రామంలో ఒక వృద్ధుడు పడుతున్న అవస్థలను గమనించి అతను పడుతున్న అవస్థలను చూడలేక వారు రాసిన వార్తలపై కుమారులు స్పందించి తండ్రి వద్దకు చేరటం మామూలు విషయం కాదు అని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేయాలి ?

- గంగపుపుత్రుల జీవనాధారం అదే...
- గత సంవత్సరం జులై మాసానికి అందించారు





**తొర్రూర్ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత సంవత్సరం జులై మాసం వరకు భారీ వర్షాలతో జలకల సంచరించుకున్న చెరువులు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు కూడా వర్షాలు లేక చెరువులన్నీ వేలవేల పోయి ఉన్నాయి. ఇటు రైతులు ,అటు గంగపుత్రులు వర్షాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని గ్రామాలలో చెరువులలో నీరు ఉండగా మరికొన్ని గ్రామాలలో నీరులేక చెరువులు ఎడారిలో తలపిస్తున్నాయి. గత నెలలో కురిసిన అకాల వర్షాలకు కొన్ని గ్రామాలలోని చెరువులకు నీరు చేరడం వలన అందులో ఉన్న చేపలకు జీవం పోసినట్లుగా అయ్యిందని గంగపుత్రులు ఆనందం వ్యక్తం చేశారు. గత సంవత్సరం చేప పిల్లలను ప్రభుత్వ అధికారులు జూలై మాసానికల్లా మత్స్యకారులకు అందించారని గుర్తు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ అనే అంశం తీసుకు రాకపోవడంతో విచారం వ్యక్తం చేస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వ అధికారులు చేప పిల్లలను సిద్ధం చేసి ఉంటే వర్షాలు పడిన వెంటనే పంపిణీ చేసే విధంగా చూడాలని కోరుతున్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచే దిశగా అవసరమైన చర్యలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**మంథని,జూలై 02:(పిసిడబ్ల్యూ న్యూస్):**మంథని పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మంథని పట్టణంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు, నర్సరీ, పట్టణంలోని అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. అనంతరం మంథని పురపాలక శాఖ కార్యాలయంలో పట్టణ పారిశుద్ధ్య , అభివృద్ధి, గ్రీనరీ పనులపై మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. చెత్త తరలింపు రెగ్యులర్ గా జరగాలని, పారిశుధ్య ఇన్స్పెక్టర్ రెగ్యులర్ గా వార్డులను తనిఖీ చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో అవేన్యూ ప్లాంటేషన్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ప్రస్తుత సీజన్ లో మొక్కలు పట్టణంలో నాటేందుకు అవసరమైన గుంతల తవ్వకం పూర్తి చేయాలని అన్నారు. అంతకుముందు మంథని పట్టణంలో మార్కెట్ యార్డ్, నూతన పురపాలక కార్యాలయం, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి అనువైన స్థలాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, మునిసిపల్ వైస్ చైర్మన్ బానయ్య, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, వార్డ్ మెంబర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుల్ పై విచారణ జరిపి సర్వీస్ రిమూవ్ చేసి ఎస్సీ ,ఎస్టీ కేసులు నమోదు చేయాలి

**● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్**



**భద్రాద్రి కొత్తగూడెం, జులై 2(పిసిడబ్ల్యూ న్యూస్):**సోమవారం జరిగినటువంటి అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల. శ్రీనివాస్ అశ్వరావుపేట సిఐ జితేందర్ రెడ్డి మరియు ఆ స్టేషన్లో ఉన్నటువంటి నలుగురు కానిస్టేబులు తనని ఉద్యోగారీత్యా కుల దూరంగారంతో అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసి, అవమానాలకు గురిచేసి, ఎస్సై స్థాయి అధికారిని కుల ఆహంకారం మరియు ప్రాంతీయత భేదంతో కానిస్టేబుల్ సైతం పై అధికారి అయినటువంటి సిఐ జితేందర్ రెడ్డి ప్రోత్బలంతో కనీస మర్యాదలు లేకుండా ఎన్నో విధాలుగా అవమానింపజేసి ఈ అవమానం తట్టుకోలేక తనను ఇబ్బందులు గురి చేస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోమని ఎస్సై స్వయంగా వెళ్లి ఎస్పీ ని ప్రాధేయపడ్డ శాఖా పరంగా తనకు ఏ విధమైనటువంటి న్యాయం జరగకపోయేసరికి చివరికి ఆత్మహత్యాయత్నం చేసినాడు. కావున మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ని కలిసి ఎస్ఐ శ్రీరాముల. శ్రీనివాస్ ఆత్మహత్యకు పురికినటువంటి బాధ్యులపై సీఐ జితేందర్ రెడ్డి మరియు నలుగురు కానిస్టేబుల్ పై తక్షణమే విచారణ జరిపి వారిని సర్వీసు రిమూవ్ చేసి వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అదేవిధంగా ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ సెల్ ఫోన్ లో తను ఆత్మహత్య చేసుకుంటూ గల కారణాలను తల సెల్ఫోన్లో వివరించినట్లు తెలిసినది. ఆ యొక్క సెల్ ఫోను ఎవరైతే తనను ఆత్మహత్యకు పూరి కొలిపాడు ఆ సీఐ జితేందర్ రెడ్డి దగ్గర ఉన్నదని అసలు ఫోను వెంటనే పోలీసులు స్వాధీనం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం నాయకులు మద్దెల శివ కుమార్ , మాల మహానాడు నాయకులు పీక. కృష్ణ , ఎమ్మార్పీఎస్ నాయకులు మంద. హనుమంతు, కనుకుంట్ల. శ్రీనివాస్ తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బల్దియా అడిషనల్ కమిషనర్‌గా కృష్ణారెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ మహా నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ గా కృష్ణారెడ్డిని నియమిస్తూ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే మంగళ వారం ఉత్తర్వులు జారీ చేశారు. కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డికి అడిషనల్ కమిషనర్ గా నియమిస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. జూన్ 30వ తేదీన పదవీ విరమణ పొందిన ఇన్చార్జ్ అడిషనల్ కమిషనర్ అనిసూర్ రసీద్ స్థానంలో డిప్యూటీ కమిషనర్ గా ఉన్న కృష్ణారెడ్డి నీ అడిషనల్ కమిషనర్ గా నియమించారు. అలాగే సెలవుల్లో కి వెళ్లిన సెక్రటరీ విజయలక్ష్మి ఈనెల 9 వరకు లి వ్ లో ఉండడంతో ఆ బాధ్యతలు సైతం కృష్ణారెడ్డికి కమిషనర్ అప్పజెప్పారు. అడిషనల్ కమిషనర్ గా రావడానికి ఎమ్మెల్యేల, మంత్రుల వద్ద పైరవీలు చేసిన డిప్యూటీ కమిషనర్లు, వివిధ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కమిషనర్లకు కృష్ణారెడ్డికి అడిషనల్ కమిషనర్ గా పూర్తి బాధ్యతలు అందజేయడంతో ఆశావహుల కు చెక్ పడింది.

## ప్రభుత్వాసుపత్రిలో కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆత్మహత్యాయత్నం

**● మూడు గంటలు యువకుల హల్ చల్ ● వీరి వల్ల పడరాని పాట్లతో రోగుల ఇక్కట్లు**

**భద్రాద్రి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం ఐదుగురు యువకులు హాస్పిటల్ పై కప్పు ఎక్కి హల్ చల్ చేశారు. వివరాల్లోకి వెళితే సహారా ఏజెన్సీకి సంబంధించిన కాంట్రాక్టు ఉద్యోగులు ఐదుగురు యువకులు ఆత్మహత్యయత్నం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేనికోసం ఈ ఆత్మహత్యాయత్నం చేయాల్సి వచ్చిందో తెలియాల్సి ఉంది. ఈ విషయంపై ఆసుపత్రి సూపరిండెంట్ రాధా మోహన్ ను వివరణ చరవాని ద్వారా కోరగా, అసలా యువకులు ఎందుకని ఆసుపత్రి పైకప్పు ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం దేనికొరకు చేయాల్సి వచ్చిందో తనకు తెలియదని అలాగే నేను తొమ్మిది గంటలకు వచ్చేసరికి వాళ్ళు పైకప్పు పై ఉండడం షాక్ గురిచేసిందని, వారిని ఎంత బ్రతిమిలాడినా క్రిందకు దిగడానికి నిరాకరించారని, వీరి కోరికలు సమస్యలు అసలు ఏమిటి? ఇంతటి దుర్భరమైన నిర్ణయాన్ని తీసుకోవడానికి గల కారణంలు ఏమై ఉండొచ్చు అని స్థానికులు గుసగుసలాడుకుంటున్నరు.సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుందాం రండి అని మొరపెట్టుకున్న వారు క్రిందకు దిగడానికి ససేమిరా అంగీకరించలేదు.అసలు సమస్య ఏమిటో నా వరకు రాకుండా వారి సొంత నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆస్పత్రి సూపరిండెంట్ వాపోయారు. వీరి వల్ల ఆసుపత్రి రోగులు చిన్న, పెద్ద, ముసలి,ముతక,ఎంతో ఇబ్బందికి లోనయ్యారు. ఎక్కడి పనులు అక్కడే స్తంభించిపోయినాయి.కేవలం సినీ ఫక్కి లో వీరి వ్యవహారాన్ని అందరూ చోద్యం చూస్తున్నట్టు చూస్తూ విస్తు పోయారు. వారి ఏజెన్సీలో సమస్యలు ఉంటే నా ద్వారా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలి కానీ, ఆసుపత్రికి, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి,ప్రభుత్వ కార్యక్రమాలకు ఇబ్బంది కలిగిస్తే,చట్టం తన పని తాను చేసుకోపోతుందని,వీరిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని సమస్యలు ఉంటే చర్చలతో సఫలీకృతం చేసుకోవాలి తప్ప, ప్రజసేవకు ఆటంకం కలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఆ అయిదుగురుపై చర్యలు తప్పవని ఇకముందు ఎవరైనా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడ పోమని ఆసుపత్రి యాజమాన్యం తెలియజేశారు.



## మల్లాపూర్ ఐదవ డివిజన్ నెహ్రూ నగర్ ముడవ బుక్‌లో రక్షణ లేని వీధి విద్యుత్ స్థంభలు





**మేడ్చల్ - మల్కాజ్గిరి,జులై 2,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం లోని మల్లాపూర్ ఐదవ డివిజన్ నెహ్రూ నగర్ ఒకటి,రెండు,ముడవ బ్లాక్ లల్లో విద్యుత్ వీధి స్థంభలు ఓరిగి ప్రమాదం పొంచి ఉన్నది, గద్దల దుర్గయ్య మరియు కాలనీ వాసులు పిసి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి తో మాట్లాడుతు మా కాలనీ వాసులకు తీరని కష్టాలు ఇరుకు విధులు డ్రైనేజి సమస్య, రక్షణ లేని విద్యుత్ స్థంబాలు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నాము. కాలనీ వాసులు చిన్న చిన్న పనులు చేసుకొని పగలు, రాత్రి నిత్యం జనాలు తిరుగుతు ఉంటారు. ఈ విద్యుత్ స్థంబాలు ఎప్పుడు కూలి పోతుందో తెల్వక కాలనీ వాసులు ఆందోళన లో ఉన్నారు. కొత్త వీధి స్థంబాల కొరకు విద్యుత్ అధికారులకు కాలనీ వాసులతో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఐన పట్టించుకోవడం లేదు.మా డివిజన్ స్థానిక కార్పరేటర్ పన్నాల దేవేంద్దరు రెడ్డి మరియు మా ఎం ఎల్ ఏ బండారు లక్షమారెడ్డి మా కాలనీ పై ప్రత్యేకమైనా చొరవ తీసుకొని తక్షణమే విద్యుత్ మరియు జి హెచ్ ఎం సి అధికారుల తో కొత్త విద్యుత్ వీధి స్థంబాలు మరియు డ్రైనేజి వ్యవస్థను మరమ్మతు చేయలనీ నెహ్రూ కాలనీ ప్రజలు కోరుచున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్ష రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మండలం పాముసూరు గ్రామానికి చెందిన మారపాక సాయి చరణ్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,00,000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం, జులై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):**వనమహోత్సవంలో భాగంగా ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాలకు సంబంధించి మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో వన మహోత్సవం పై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్ తో కలిసి సమావేశం నిర్వహించారు.2024-2025 సంవత్సరానికి వన మహోత్సవ జిల్లా లక్ష్యం 65 లక్షల 14 వేలు కాగా లక్ష్యాలను అధిగమించేందుకు జిల్లా అధికారులు శాఖల వారిగా ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు జిల్లా లోని అటవీ శాఖ నర్సరీ నుండి మొక్కలు తీసుకొనుటకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించే లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తోపాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ ,చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, చింత, ఉసిరి మరియు వెలగ మొక్కలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని కాలువలకు ఇరువైపులా సుబాబుల మొక్కలను నాటాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కను నాటిన టీయూడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు



**కురవి, జూలై 2:(పిసిడబ్ల్యూ న్యూస్):** వనమహోత్సవం కార్యక్రమంలో బాగంగా కురవి పాఠశాల మైదానంలో కురవి జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డితో కలిసి మొక్కలు నాటిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ బాలగాని నవీన్.ఈకార్యక్రమంలో గుంద్రాతిమడుగు మాజీసర్పంచ్ హరిప్రసాద్, ఏపియం ఏకాంబ్రం, రజిత, నిపుణ్, దడిగల నర్సయ్య, దైద వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ ఆఫ్ జనరల్ సి.వి ఆనంద్‌ని కలిసిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, జూలై 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ లోని ఏసీబీ కేంద్ర కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ ఆఫ్ జనరల్ సి.వి ఆనంద్ ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి వెంట వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌పై లోక్‌సభలో చర్చ పెట్టండి: ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ,జూలై 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** నీట్ వివాదంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌కు సంబంధించిన అంశంపై చర్చించడానికి ప్రతిపక్షం చేసిన అభ్యర్థనను జూన్ 28న, సోమవారం కూడా పార్లమెంట్ ఉభయ సభలలో తిరస్కరించారని ఆయన తెలిపారు.ఈ అంశాన్ని ప్రభుత్వంతో చర్చిస్తానని లోక్‌సభ స్పీకర్ ప్రతిపక్షానికి హామీ ఇచ్చారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశానికి నిర్మాణాత్మక పరిష్కారాన్ని కనుగొనడానికి చర్చించాలన్నదే తన లక్షమని ఆయన చెప్పారు. నీట్‌పై పార్లమెంట్‌లో చర్చించాలని తాను అభ్యర్థించడానికే తాను ఈ లేఖ రాస్తున్నానని రాహుల్ తెలిపారు.దేశవ్యాప్తంగా దాదాపు 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల సంక్షేమంపైనే తమ ఆందోళనంతానని ఆయన పేర్కొన్నారు. ఇతర పరీక్షలను వాయిదా వేయడం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్‌ను మార్చడం వంటి ప్రభుత్వ చర్యలు మ కేంద్రీకృత పరీక్ష విధానంలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని రాహుల్ పేర్కొన్నారు.

